తొలకరి పలకరింపు..

- మరో రెండు రోజులు వర్షాలు
- సాగు పనుల్లో రైతన్నల బిజీ


విత్తనాలు విత్తుతున్న రైతులు

నిజాంసాగర్: రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులు పంట సాగు పనులు ప్రారంభించారు. జుక్కల్, మద్నూర్, డోంగ్లీ, బిచ్కుంద, పెద్దకొడప్‌గల్ మండలాల్లో రైతులు విత్తనాలను విత్తే పనిలో బిజీగా ఉంటున్నారు. ఆయా మండలాల్లో లక్ష ఎకరాల్లో సోయా, పత్తి పంటలను సాగు చేస్తారు. సాగు కోసం భూములను దుక్కి చేసి విత్తనాలు, ఎరువులను రైతులు సిద్ధం చేసుకున్నారు. రుతుపవనాల రాక కొంత ఆలస్యంగా కావడంతో రైతులు ఆందోళన చెందారు. రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని తొలకరి చినుకులు పడటంతో రైతులు పంటల సాగుపై దృష్టిసారించారు. పత్తి విత్తడం ప్రారంభించారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సాగుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

క్లుప్తంగా

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి



భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి విడుదల చేస్తున్న వ్యర్థాల వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని, వెంటనే వ్యర్థాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు 61వ రోజుకు చేరుకున్నాయి. శనివారం చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు సదీంప్‌కుమార్, పాల కేంద్రం అధ్యక్షుడు ఊడెం గాలిరెడ్డి , స్థానికులు పబ్బతి రాజు, ఊడెం శ్రవన్‌కుమార్, సంతోష నవీన్, రవీందర్‌గౌడ్, సాయిరెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జంగమ కమ్యూనిటీ భవన పనులు ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలో వీరశైవ లింగాయత్ జంగమ సమాజం కమ్యూనిటీ భవన నిర్మాణం పనులకు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శనివారం భూమి పూజ చేశారు. రూ. 10 లక్షలతో పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, జంగమ సమాజం అధ్యక్షుడు వీరప్ప, సంగప్ప, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ



బీబీపేట: అన్ని కులాలకు చెందిన వారు అభివృద్ధి చెందడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని జనగామ గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఏడీ శ్రీనివాస్, పశు వైద్యులు హేమశ్రీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల జోలికొస్తే వదలం



బీబీపేట: ముదిరాజ్‌ల జోలికొస్తే ఏ స్థాయి వారినైనా వదలం అని ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని హెచ్చరించారు. శనివారం స్థానిక పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డను ఎమ్మెల్సీ అమానుషంగా తిట్టడమే కాకుండా, చేయి చేసుకోవడం సరైన చర్య కాదన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు నర్సింలు, మ్యాదరి సత్యం, స్వామి, నర్సింలు, శ్రీను, నాగరాజు, రమేష్‌లు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు బైండ్ల పోచయ్య, బాలకిషన్, సంగమేశ్ డిమాండ్ చేశారు.

ఓటు నమోదుకు కృషి చేయాలి



బిచ్కుంద: చేర్పులు, మార్పులు చేసిన ఓటరు జాబితాను పరిశీలించి పేర్లు లేని వారు తిరిగి నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీ నాయకులు కృషి చేయాలని తహసీల్దార్ భరత్ సూచించారు. ఓటర్ల జాబితాపై శనివారం ఆయన వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు, కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ నేతలు గంగాధర్, బొగడమీది సాయిలు, పండరి పాల్గొన్నారు.

శిథిలావస్థలో విద్యుత్ సబ్ స్టేషన్ గది



రాజంపేట: మండలంలోని ఆర్గొండ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని ఆపరేటర్ గది శిథిలావస్థకు చేరింది. భవనంపై నుంచి పెచ్చులూడుతున్నాయి. దీంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ఎప్పుడు కూలుతుందోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నూతన గది నిర్మించాలని సిబ్బంది కోరుతున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం


సదాశివనగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి


చందాపూర్‌లో మర్రి రాంరెడ్డి ఆధ్వర్యంలో..

సదాశివనగర్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సదాశివనగర్, తిర్మన్‌పల్లిలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోది తొమ్మిదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుడిగె నర్సింహారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లాల రమేశ్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రేమ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్ రావు, జిల్లా సభ్యుడు రాజేందర్ రావు, పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బైండ్ల పోచయ్య, వంగిటి రాజు, నల్ల యోగి పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని కాలోజివాడి, చందాపూర్ గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిరాంరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపురెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్‌రావు, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు హోటల్ శ్రీను, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, సిద్ధిరాములు, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలకు ఎంపిక


సరస్వతి


శ్రీఅనుష్

నిజాంసాగర్(జుక్కల్): జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి జుక్కల్ మండలానికి చెందిన శ్రీ అనుష్, నిజాంసాగర్ మండలానికి చెందని సరస్వతి ఎంపిక అయ్యారు. సీటు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

'ఒక్క చాన్స్ ఇవ్వండి'



బాన్సువాడ: ఒక సారి కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. బాన్సువాడలో శనివారం నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాత బాన్సువాడ శాంతినగర్, చైతన్యకాలనీ తదితర కాలనీల్లో గడపగడపకు వెళ్లి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ, ఇల్లు లేని వారికి రూ.5 లక్షల సాయం, రూ.500 గ్యాస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నా యకులు అలిబిన్‌అబ్దుల్లా, ఖలేక్, గుడాల నగేష్, రెంజర్ల సాయిలు, గొల్ల వెంకన్న, నార్ల రఘు, కొట్టం గంగాధర్, వెంకట్‌రెడ్డి, సలీం పాల్గొన్నారు.

నాలుగేళ్లయినా మొండి గోడలకే పరిమితం

పూర్తికాని అంగన్‌వాడి భవనాలు


కరడ్‌పల్లిలో ఆగిపోయిన భవన నిర్మాణ పనులు

తాడ్వాయి: మండలంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడి కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నాలుగేళ్ల కిందట పనులు ప్రారంభించింది. మండలంలో 47 అంగన్‌వాడి కేంద్రాలు ఉండగా ఇందులో 25 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. సొంత భవనాలు లేని తాడ్వాయి, క్రిష్టాజివాడి, సోమారం, కరడ్‌పల్లిలో ఒకటి చొప్పున ఎర్రాపహాడ్‌లో మూడు భవన నిర్మాణ పనులను నాలుగేళ్ల కిందట ప్రారంభించినా పనులు పూర్తికాక చాలా చోట్ల మొండి గోడలకే పరిమితం అయ్యాయి. కొన్నిచోట్ల పిల్లర్లు వేసి వదిలేయగా, మరికొన్ని ప్రాంతాల్లో బేస్‌మెంట్ లెవల్ వరకే పనులు చేశారు. 47 కేంద్రాల్లో 2,570 మంది చిన్నారులు ఉన్నారు. అదేవిధంగా 510 మంది గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. అద్దె భవనాల్లో ఉన్న కేంద్రాలు ఇరుకుగా సరైన వసతులు లేకపోవడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్‌వాడి కేంద్ర భవన నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుతున్నారు.

హెల్మెట్ ధరించకపోతే చర్యలు


పోచారం చౌరస్తాలో తనిఖీ చేస్తున్న పోలీసులు

పెద్దకొడప్‌గల్: అతి వేగం ప్రమాదకరమని ఏఎస్సై రాములు వాహనదారులకు సూచించారు. శనివారం మండలంలోని పోచారం చౌరస్తాలో సిబ్బందితో కలిసి ఆయన వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల ధ్రువ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని, అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

తాడ్వాయి: రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండి, ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఆంజనేయులు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే 100 నంబరుకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నిజాంసాగర్: సైబర్ నేరాగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మండలంలోని నర్వ గ్రామంలో సైబర్ నేరాలు, మోసాలపై స్థానికులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఫోన్లకు వచ్చే మెసేజ్‌లు, గుర్తుతెలియని వ్యక్తులు చేసే ఫోన్లకు స్పందించవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు అనిల్, శ్యామ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం అదనపు బస్సులు నడపాలి


ఆర్టీసీ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్‌లు

లింగంపేట: విద్యార్థుల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల నుంచి కామారెడ్డి, గాంధారి వెళ్లేందుకు అదనపు బస్సులు నడపాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచులు శనివారం కామారెడ్డి డిపో మేనేజర్ మల్లేశంకు వినతిప్రతం అందజేశారు. మండలంలోని మెంగారం, బోనాల్, బాయంపల్లి, కోర్పోల్, బాణాపూర్, బాణాపూర్‌తండా, పెట్‌సంగెం,పెట్‌సంగెంతండా,మాతుసంగెము, మాతుసంగెము తండాలకు చెందిన సర్పంచ్‌లు డిపో మేనేజర్‌ను కలిసి ఆయా గ్రామాలకు రోజూ మూడు ట్రిప్పులు బస్సులు తిరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే ప్రమాదం ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ బాలయ్య, పీర్‌సింగ్, గాండ్ల నర్సింలు, సాయాగౌడ్, బండి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం


తాడ్కోల్ రైతువేదిక వద్ద జిల్లా జడ్జి శ్రీదేవి, బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్

బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ గ్రామ రైతు వేదికలో శనివారం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను కామారెడ్డి జిల్లా జడ్జి శ్రీదేవి, బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వ్యవసాయ చట్టాలు, రైతుసంక్షేమ పథకాలు, హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. రైతుల న్యాయపర సమస్యల పరిష్కారానికి సంబంధించి అవగాహన కల్పించారు. వ్యవసాయ విధానాలు వైవిధ్యాన్ని, ఆధునీకరణ సంతరించుకున్న తరుణంలో రైతులకు చట్టబద్ధంగా అందాల్సిన ఫలాలు, రైతుసాధికారితను సాధించే లక్ష్యంతో క్లినిక్‌లు పని చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సీఐ మహేందర్‌రెడ్డి, న్యాయవాదులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

బాన్సువాడ: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ కోరారు. శనివారం బాన్సువాడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ లోన్లు, ఇతర బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు, పీఆర్సీ ఎరియర్స్ చెల్లించాలన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్,సురేష్, సాయిలు, గణపతి, మచ్చేందర్,అంజయ్య,లింగం,శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



బీబీపేట: మండల కేంద్రమైన బీబీపేటకు చెందిన మున్నూరుకాపు, ముదిరాజ్ సంఘాలకు చెందిన పలువురు సభ్యులు శనివారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమాగౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని రాంపూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వారు వెల్లడించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


అడ్లూర్‌ఎల్లారెడ్డి ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్


మద్నూర్‌లో..

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం సర్పంచ్ పైడి జానకి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని ఆమె సూచించారు. హెచ్‌ఎం రాములు, వీడీసీ చైర్మన్ ఎడ్ల నర్సింలు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ తల్లి స్మారకార్థం..

అడ్లూర్‌ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ క్రిష్టారెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ సదాశివారెడ్డి పాల్గొన్నారు.

మద్నూర్: మండల కేంద్రంలోని పోచమ్మ గల్లీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే కాలనీకి చెందిన హోంగార్డు బండివార్ గోవింద్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించాలని ఎస్సై క్రిష్టారెడ్డి సూచించారు. విద్యార్థులకు హోంగార్డు ప్రతి ఏటా నోటు బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాం, సురేష్, భీం, మారుతి, పోలీసు సిబ్బంది సురేష్, సాయన్న పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తేజపు ప్రసాద్ సొంత ఖర్చుతో నోట్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు క్రిష్ణ, షేక్ హైమద్ పాల్గొన్నారు.

పేదలకు భూములను పంచాలి



సదాశివనగర్: పేదలకు సాగు భూములను పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ కోరారు. 18న మహబూబబాద్ జిల్లాలో ప్రారంభమైన సీఐటీయూ బస్సు యాత్ర శనివారం పద్మాజివాడి చౌరస్తాకు చేరుకోవడంతో సీపీఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. యాత్ర 27న రంగారెడ్డి జిల్లాలో ముగుస్తుందన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు, భూములపై ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు వీరయ్య, మోతీరాం, బాల్‌నర్సు, మల్లేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగదాంబమాత పుణ్యతిథి ఉత్సవం

కామారెడ్డి అర్బన్: ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం ఓంశాంతి కామారెడ్డి కేంద్రంలో శనివారం జగదంబా మాత 58వ పుణ్యతిథి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఇంచార్జి జయదీదీ మాట్లాడుతూ జగదాంబ మాత తన 17వ యేట నుంచి ఈశ్వరీయ విద్యాలయం ద్వారా అందించిన ఆధ్మాత్మిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు బీకే గంగలత, అనిల్, లలిత, శాంతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఎస్సైకి సన్మానం

మాచారెడ్డి: సీఐగా పదోన్నతిపై వెళ్తున్న మాచారెడ్డి ఎస్సై సంతోష్ కుమార్ ను శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులు సన్మానించారు. గజ్యానాయక్ తండా సర్పంచ్ హంజీ నాయక్, ఉప సర్పంచ్ కిషన్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాన్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల విధులపై విద్యార్థులకు అవగాహన



సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం స్థానిక ప్రభుత్వ సంస్థలపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడి కేంద్రాలు, సహకార సంఘం తదితర కార్యాలయాలను సందర్శించి వాటి పని తీరు గురించి వివరించారు. కార్యక్రమంలో పీఈటీ నగేశ్, నాయకులు జనార్ధన్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ బాల్‌రాజు, డాక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



దోమకొండ: చోరీల నివారణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని భిక్కనూరు సీఐ తిరుపతయ్య సూచించారు. లింగుపల్లిలో నిర్వహించిన కార్డన్‌సెర్చ్‌లో వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరస్థుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సమస్య ఉంటే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో దోమకొండ, భిక్కనూరు, రాజంపేట ఎస్సైలు సుధాకర్, ఆనంద్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను బ్యాంకులోనే చెల్లించాలి



బాన్సువాడ : డ్వాక్రా మహిళలు రుణాలను బ్యాంకుల్లోనే చెల్లించాలని ఐకేపీ డీపీఎం సుధాకర్ అన్నారు. శనివారం బీర్కూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్‌తో కలిసి ఆయన డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఇటీవల డ్వాక్రా మహిళలు చెల్లించిన డబ్బును కొందరు సిబ్బంది సొంతానికి వాడుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సీపీఎస్ కేంద్రాల్లో మహిళలు డబ్బులు చెల్లించవద్దని సూచించారు.

సంక్షిప్తం

నాణ్యమైన సరుకులు వాడాలి

బాన్సువాడ రూరల్: విద్యార్థుల కోసం వండే వంటల్లో నాణ్యమైన సరుకులను వినియోగించాలని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి సూచించారు. శనివారం ఆయన కొత్తాబాది గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సర్పంచ్ అంకిత, బీఆర్ఎస్ నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డిలతో కలిసి తనిఖీ చేశారు.

ఆరోగ్య నిబంధనలు పాటించాలి

రామారెడ్డి: టీబీ పేషెంట్లు ఆరోగ్య నిబంధనలు పాటించాలని రామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి సురేష్ సూచించారు. టీబీ పేషెంట్లకు ప్రతి నెలా అన్ని పరీక్షలు నిర్వహించి అనంతరం వివిధ రకాల పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలల్లో చేర్పించండి

బాన్సువాడ రూరల్: మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ఎల్లారెడ్డి మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం బాన్సువాడ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ప్రవీణ్, దత్తు, సుధీర్‌గౌడ్, మంజూర్‌ఖాన్, సాజిద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి

మద్నూర్: ఎమ్మెల్యే హన్మంత్‌సింధే కృషి వల్ల పనులకు రూ. 7.20 కోట్ల నిధులు మంజూరైనట్లు మద్నూర్, డోంగ్లీ బీఆర్ఎస్ అధ్యక్షులు బన్సీపటేల్, శశాంక్‌పటేల్ పేర్కొన్నారు.

బల్దియాలో 557 దరఖాస్తులు

కామారెడ్డి టౌన్: కుల వృత్తిదారులు ఆర్థిక సహాయం కోసం బల్దియాలో వచ్చిన 557 దరఖాస్తులనుపరిశీలించి అర్హులను గుర్తిస్తామని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తెలిపారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్లు కాసర్ల గోదావరిస్వామి, పోలీస్ క్రిష్ణాజీరావులు ప్రారంభించారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళాలు

కామారెడ్డి టౌన్: పట్టణంలోని కోదూరి ఆంజనేయస్వామి ఆలయం పునఃనిర్మాణానికి శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీయల్ యజమానులు ముదాం బీమేష్, రాజేందర్, అదేవిధంగా గాయత్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ భవానిపేట్ యజమాని రామకృష్ణ 201 సిమెంట్ బస్తాలు చొప్పున ఇసామన్నారు. వ్యాపారి పార్శి ప్రభాకర్ రూ. 51,116 విరాళం అందజేశారు.

శ్రీవారి ఆలయానికి..

నస్రుల్లాబాద్: మండలంలో తెలంగాణ తిరుమల దేవస్థానంలో అన్నదానం కోసం నస్రుల్లాబాద్‌కు చెందిన నరసింహారావు రూ.11వేలు, ఆచంపల్లికి చెందిన లక్ష్మినారాయణ దపంతులు రూ.50 వేలు, రైతునగర్ వెంకటేశ్వరావు రూ.25 వేలు విరాళం ఇచ్చినట్లు మేనేజర్ విఠల్ తెలిపారు.

ఆహార భద్రత కార్డులు ఇవ్వాలి

రాజంపేట: పేదలకు ఆహార భద్రతా కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

భట్రాజులకు రూ.లక్ష సహాయం అందించాలి

నిజాంసాగర్: కులవృత్తులకు రూ.లక్ష సహాయం ఇస్తున్నట్లే లతో భట్రాజులకు కూడా ఇవ్వాలని ఆ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బట్టు ప్రసాద్‌రాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.